
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


సోమవారం 21 అక్టోబర్ 2024


# నల్ల బారిన..... తెల్ల బంగారం



● కనీసం పెట్టుబడి రాని వైనం

● దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు

● తమకు ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ గ్రామాల రైతుల వేడుకోలు




మిగతా 4లో


## రైతు భరోసా ఎగవేసి రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం




మిగతా 4లో


## ఒడ్డు ఎక్కేదాక ఓడ మల్లప్ప... ఒడ్డు ఎక్కినంక బోడ మల్లప్ప..!

● హామిలిచ్చారు... అమలు మరిచారు..?

● రైతు బంధు పైసాలివ్వాలి..!

● దర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అమలుకు నోచుకొని హామీలిచ్చిందని, ఒడ్డు ఎక్కేదాక ఓడ మల్లప్ప... ఓడ్డు ఎక్కినంక బోడ మల్లప్ప... అన్నట్లు ఉందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మానిక్ రావు అన్నారు. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఆదివారం పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి దర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే కొనింటి మానిక్ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు, రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పాడుతూ అమలుకు నోచుకొని హామీలిచ్చి రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు బందు ద్వారా రూ. 7,500 ఇస్తామని హామీలిచ్చి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. దేశాన్ని 60 సంవత్సరాలు పాలించిన అభివృద్ధి చేయలేని కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించి రైతులను, పేద ప్రజలపై కపట ప్రేమ చూపుతూ మోసం చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాల్సిన రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతుల పక్షాన పోరటం చేసి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి రైతులకు అండగా ఉంటామన్నారు. ఒంటరి మహిళ పించన్, వృద్ధులకు, వికలాంగులకు అన్ని విధాల సహయ సహకారాలు అందిస్తామని మయా మాటలు చెప్పి మర్చిపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుండప్ప, మండలాల పార్టీల అద్యక్షులు తట్టు నారాయణ, నర్సింలు, పార్టీ రవీందర్, వెంకటేశం, నర్సింహారెడ్డి,



మొగుడంపల్లి మండల పార్టీ అద్యక్షుడు నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ లు స్రవంతి అరవింద్ రెడ్డి, మశ్చేందర్, ఎస్సిసెల్ అద్యక్షుడు బండి మోహన్, మాజి పట్టణ అద్యక్షుడు యాకూబ్, మాజీ సొసైటీ చైర్మన్ సంజీవరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ కళాశాల నిర్మాణం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మెజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ఉపాధి మరియు శిక్షణ శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు రెండున్నర ఎకరాల భూమిని ఐటిఐ కళాశాల నిర్మాణం కోసం భూమిని పరిశీలించమని ఆదేశాల మేరకు నారాయణఖేడ్ సమీపం లో ఉన్న మోడల్ డిగ్రీ కళాశాల దగ్గర ఉన్న రెండున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని నూతన ప్రభుత్వ ఐటిఐ కళాశాల నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు నారాయణఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి మరియు ఈ కార్యక్రమంలో పఠాన్ చెరువు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కలిసి స్థలాన్ని పరిశీలించారు ఈ కళాశాలలో చాలా రకాల కోర్సులు అందుబాటులో ఉంటాయి ఈ కళాశాల వలన పెద మధ్యతరగతి విద్యార్దులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మరియు ప్రభుత్వ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.

# మత్తుకు బానిసవుతున్న యువత

- చీకటిమయమైపోతున్న యువత జీవితాలు
- సిగరెట్ల రూపంలో జోరుగా గంజాయి విక్రయాలు
- గంజాయి దమ్ముతో పొగబారుతున్న యువత భవితవ్యం
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ పోలీసులు

యువత పెడదారి పడుతోంది. గంజాయి పీలుస్తూ యువత నిత్యం మత్తులో జోగుతోంది. అలవాటు లేని అమాయకులను సైతం గంజాయికి బానిసలా మార్చి సొమ్ము చేసుకుంటున్న కొంతమంది స్వార్థపరుల వల్ల అమాయకుల జీవితాన్ని చేతులారా నరక కూపంలోకి నెడుతున్న వైనంతో నేడు ఒక ప్రాంతాన్నే కాదు.. మండలంలోని అన్ని గ్రామాల్లో వెలుగు చూస్తూ యువత జీవితాలను చీకటిమయం చేస్తోంది. గంజాయి, అక్రమ మద్యం అరికట్టడంలో ప్రేక్షక పాత్ర పోషిస్తున్న మేడ్చల్ ఎక్సైజ్ పోలీసులపై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు



రావల్ కోల్ గ్రామంలో ఇంటి వద్ద పెంచిన గంజాయి మొక్కలు


**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 20) :**
రాష్ట్ర రాజధానిలో భాగమైన మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో గంజాయి గుప్పుమంటోంది. సిగరేట్లో గంజాయి కలుపుకుని దమ్ముకొడుతూ యువత చిత్తవుతోంది. మత్తకు అలవాటుపడిన వారి బలహీనతలను సొమ్ము చేసుకునేందుకు కొంతమంది ఆక్రమ వ్యాపారులు చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో గంజాయి విక్రయిస్తున్నారు. ఈ గంజాయి అక్రమ దందా రోజు రోజుకు చాపకింద నీరులా విస్తరిస్తూ అందరినీ కలవరపెడుతుంది. మత్తుకు అలవాటు పడ్డ వారు సిగరేట్లోని పొగాకును తీసేసి అందులో ఈ గంజాయి పొడిని వేసుకుని సిగరేట్ను తాగుతూ మత్తును ఆస్వాదిస్తారు. ఎవరికి అనుమానం రాకుండా ఇతర ప్రాంతాల నుంచి వస్తు చిన్న చిన్న ప్యాకెట్లలో గంజాయి తెచ్చి అమ్ముతున్నారు. ఈ గంజాయి కొనుగోలు చేసుకుని వచ్చి అలవాటు ఉన్న యువకలను బుట్టలో వేసుకుని గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలిసింది. గంజాయికి అలవాటు పడటానికి ప్రధాన కారణం మత్తు రావడంతో పాటు తక్కువ ధరకు దొరుకుతుందన్న ఉద్దేశ్యంతో ఆ వైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. ఇదే అదునుగా భావించిన 'స్వార్థపరులు గంజాయిని విక్రయించి సొమ్ము చేసుకుంటూ గుట్టుడప్పుడు కాకుండా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. మత్తుకు అలవాటు పడిన కొంత మంది యువత వారి ఒళ్లు గుల్లవుతున్న గంజాయిని సేవించడం మానడం లేదు. అయితే గంజాయి మత్తుకు అలవాటు పడిన యువత గుట్టుచప్పుడు కాకుండా కొనుగోలు చేయడంతో పాటు చూసే వారికి అనుమానం రాకుండా గంజాయి ఆకును అరచేతిలో వేసుకుని నలిచి పొగాకును సిగరేట్లలో నింపి తాగుతు మత్తులో మునిగి తేలుతున్నారు. ప్రభుత్వం కూడా ఈ గంజాయిని నిషేధించినా గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు సాగుతుండడం విశేషం. ఇప్పటికైనా అధికారులు గంజాయి అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి అందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**చిన్న చిన్న పొట్లాలుగా :**
గంజాయి తెలివి మితిమీరిపోయారు. చిన్న చిన్న ప్యాకెట్లలో గంజాయిని నింపి అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ గంజాయి ప్యాకెట్లు రూ.600 నుంచి రూ.3000 వరకు లభిస్తుండగా ఒక ప్యాకెట్ వారం రోజుల వరకు మత్తులో ఉంచుతుందని సమాచారం. అందువల్లే తక్కువ ధరకు మత్తులో మునిగి తేలవచ్చని ఇటువైపు మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది. ఈ గంజాయిని సేవించడం వల్ల మనిషి ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా భవిష్యత్లో శరీరం చచ్చుబడిపోతుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. ఇలా చిన్న చిన్న ప్యాకెట్లలో గంజాయిని విక్రయిస్తు మత్తులో మునిగి తేలాలనుకునే యువతను ఆసరా చేసుకుని మేడ్చల్ పట్టణంతో పాటు మండల కేంద్రంలో కొందరు స్వార్థపరులు కాసులకు కక్కుర్తిపడి గంజాయి దందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. విద్యార్థులు, యువత, చిన్న చిన్న పనులు చేసుకుని జీవించే కార్మికులే ఈ గంజాయి స్మగ్లర్లకు టార్గెట్ వీరు రద్దీగా ఉండే ప్రాంతాలను ఎంచుకుని ఈ గంజాయిని ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది.

**మత్తులో రావల్ కోల్ గ్రామం :**
మేడ్చల్ మండలంలోని రావల్ కోల్ గ్రామం యువత మత్తులో జోగుతుంది. మత్తుకు బానిసైన యువత ఎప్పుడు ఏం చేస్తున్నారో తెలియక ఒళ్ళు మర్చిపోయి హత్య చేసే స్థాయికి ఎదిగారు. ఒరిస్సా రాష్ట్రం నుంచి ఉపాధి కొరకు గత 15 సంవత్సరాల క్రితం రావల్ కోల్ గ్రామానికి వలస వచ్చిన ఓ యువకుడు తన



పోలీసుల అదుపులో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నిందితుడు



మత్తులో తన నాయినమ్మను కొట్టి చంపిన యువకుడు ప్రశాంత్

ఇంటి పక్కన గంజాయి చెట్లు పెంచగా విశ్వసనీయ సమాచారం మేరకు మేడ్చల్ పోలీసులు గత వారం రోజుల క్రితం విజయదశమి పండుగ రోజు అక్కడికి చేరుకొని గంజాయి చెట్లు స్వాధీనం చేసుకొని నిందితునిపై కేసు నమోదు చేసి జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా గత శుక్రవారం ప్రశాంత్ అనే యువకుడు మత్తులో తన నాయినమ్మ తలను గోడకేసి బాధడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

**గంజాయి, మద్యంపై చర్యలు తీసుకోవాలి : రావల్ కోల్ గ్రామస్తులు**
గ్రామంలో యువత తప్పుదోవ పట్టడానికి గంజాయి, మద్యం విచ్చలవిడిగా దొరుకుతుండడంతో గ్రామంలో యువత తప్పుదోవ పడుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు సరైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకుని రావల్ కోల్ గ్రామంలో గంజాయి, బెల్ట్ షాపులలో విక్రయిస్తున్న మద్యంపై ఎక్సైజ్ శాఖ పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సీఎం డౌన్ డౌన్ అంటూ హోరెత్తిన మేడ్చల్



మేడ్చల్ పట్టణంలో రైతులకు మద్దతుగా నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 20) :ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును ఎండగట్టి నిరసన కార్యక్రమాలు చేపట్టాలనే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం మేడ్చల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం డౌన్ డౌన్, కాంగ్రెస్ డౌన్ డౌన్, జై తెలంగాణ అంటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ మధుకర్ రెడ్డి, మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ పురపాలక సంఘం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు హరత్ రెడ్డి, బీఆర్టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్, డబిల్ పూర్ పీఏసిఎస్ ఛైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, మండలంలోని మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యవేక్షణా లోపంతో అంగన్వాడి ఆగమాగం

**- అధ్వానంగా అంగన్వాడీ ఫుడ్ - కుళ్లిన గుడ్లు బూజు పట్టిన కురుకురేలు - చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు అందని పౌష్టికాహారం**



మద్దూర్/మేజర్ న్యూస్ : అంగన్వాడి అనగానే చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ ఆరోగ్య సూచనలు చేసేది. కానీ ప్రస్తుతం మండలంలో అంగన్వాడి అంటేనే భయమేసే విధంగా ఉన్నాయి. ఇక్కడ పంపిణీ చేసే కోడిగుడ్లు కుళ్లిపోయి ఉంటున్నాయి. వాటిని ఇంటికి తీసుకెళ్లే గర్భిణీలు బాలింతలు భయపడుతున్నారు. వీటిని ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యం బాగుపడడం కంటే అనారోగ్యం బారిన పడడం కాయంగా ఉందని గ్రామాలలో లబ్ధిదారులు వాపోతున్నారు. ఉమ్మడి మద్దూరు మండలంలో మొత్తం 23 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల పరిధిలో మొత్తం 54 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా ఈ అంగన్వాడీ కేంద్రాలలో 173 బాలింతలు 161 గర్భిణీలు 884 చిన్నారులు మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులు 443 మంది ఉన్నారు. ఇందులో చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు గుడ్లు అందిస్తున్నారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు నెలకు 16 గుడ్లను అందిస్తున్నారు. అదేవిధంగా మక్కా కురుకురేలు బూజు పట్టి తినడానికి వీలు లేకుండా ఉన్నాయి. వీటిని అంగన్వాడీకి వచ్చే చిన్నారులకు పంపిణీ చేస్తున్నారు. వీటిని తినడానికి చిన్నారులు అయిష్టత చూపుతున్నారు. వీటిని తింటే అనారోగ్యం పాలు కావడం ఖాయమని లబ్ధిదారులు వాపోతున్నారు. అయితే వీటిని నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు సక్రమంగా పర్యవేక్షించకపోవడంతో సరఫరాదారులు తక్కువ ధరకు వచ్చినవి సరఫరా చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. కోడిగుడ్డు 60 గ్రాములు ఉండాల్సి ఉండగా సరఫరాదారు 45



గ్రాములు ఉన్న గుడ్డును మాత్రమే సరఫరా చేస్తున్నారు. అధికారులు నిత్యం అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించడం ద్వారా నాణ్యత లేని ఆహార పదార్థాలను గుర్తించే వీలు ఉంటుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అంగన్వాడీల ద్వారా నాణ్యమైన ఆహార పదార్థాలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# సదాశివపేటలో బి ఆర్ ఎస్ నిరసన కార్యక్రమం

**- రైతు భరోసా ఎగవేత ....అందుకే నిరసన - కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**



సదాశివపేట మేజర్ న్యూస్..కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివారం. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సంగారెడ్డి శాసన సభ్యుడు చింతాప్రభాకార్ ఆదేశంతో ఆదివారం సదాశివపేట మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగోళ్ల ఆంజనేయులు ఆధ్వర్యములో .రైతు నిరసన కార్యక్రమం చేపట్టారు.రైతులతో కలసి బి ఆర్ ఎస్ పార్టి నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పెద్దగొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ.ఎన్నికల సమయములో అమల్ కానీ హామీలు చెప్పి గద్దె నెక్కిన తరువాత రైతులకు వర్షాకాలం పూర్తి అయిన రైత్ భరోసా రైతులకు అందని ద్రాక్షలా మారిందని మండిపడ్డారు.రైతు2 లక్ష ల రుణమాఫీ చేశామానీ ముఖ్యమంత్రి రెవంతురెడ్డి చెబుతుంటే .మరో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇంకా రుణ పూర్తి కాలేదు కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని చెప్పడాన్ని చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకరికి మాటపై ఒకరికి సఖ్యత లేదు అని ఇట్టే అర్థమవుతుంది యిప్పటి కైన ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వెంటనే రైతు భరోసా వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమములో.మాజీ ఏంపీపీ యాదమ్మ కిష్టయ్య.మాజీ ఏంపీటీసి లు సుధాకర్.సంతోష్.రవి అహ్మద్ మాజీ.సర్పంచులు లక్ష్మారెడ్డి రాములు కుమార్.సలావుద్దీన్.అశోక్. పెద్ద గొల్ల శ్రీహరి.నవీన్ కుమార్.సంగమేశ్వర.రమేష్ రాజశేఖర్ రెడ్డి సొసైటి వైస్ చైర్మన్ పొండ్నాయక్.డైరెక్టర్ విఠల్ రెడ్డి.నాయకులుశివకుమా ర్.కరుణా కర్.నర్సింలు.మహేందర్.రమేష్.నబీ సాబు.సురెడ్డి హరిపోద్దిన్.జంగయ్య గౌడ్.మనే య్య.స్వామి.నర్సింలు.బాలయ్య మధుకర్ రెడ్డి . అక్షయ కుమార్. సర్వేశ్వర.సంగన్న.తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదు

**- రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ను వదిలేది లేదు : జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి**

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ . కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యలకునిరసనగా ఆదివారం మెదక్ జిల్లా కేంద్రం రాందాస్ చౌరస్తాలో బిఆర్ ఎస్ నేతలు ధర్నా నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ వాన కాలం పంటకి రైతు భరోసా కింద ఎకరానికి 7500 తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులు పక్ష నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలలోఆచరణకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను నిలువునా మోసం చేస్తోందన్నారు. ఎకరానికి 7, 500 రైతులకు పెట్టుబడి సాయంకింద ఇవ్వకుండా రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్నారని పేర్కొన్నరు.అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ గారి మాటలను రేవంత్



రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది అని అన్నారు. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోన?

## రైతు భరోసా పై మాట మార్చిన సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : రైతన్నలకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా లో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించారు ఇట్టి ధర్నా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు రైతన్నలు నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నెలలుగా రైతు భరోసా పై ఆశలు పెట్టుకున్న రైతాంగానికి రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి చూపింది.ఆరుగాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికీ రైతు భరోసా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గం రైతు భరోసా విధి విధానాలతో రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా ఎత్తగొట్టే కుట్రలు చేస్తుంది.కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమలు నోచుకొని హామిలేందుకు..?

**- రైతు బందు పైసాలివ్వాలి..!**

**- మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు దర్నా**



మునిపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకొని హామీలిచ్చి, పేద ప్రజలను, రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆదివారం బిఆర్ఎస్, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా మండల కేంద్రమైన మునిపల్లిలో నిరసన చెపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం మెడలు వంచే విధగా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం భాస్కర్, మైనారిటీ అధ్యక్షులు మౌలానా , మండల నాయకులు నగేష్, బక్కన్న, భాస్కర్, మల్లేశం , పోల్కంపల్లి శేఖర్, మాజీ సర్పంచులు విఠల్, శంకరయ్య, గొస్లారం భాగన్న , గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు, మాణయ,ఈశ్వరప్ప, నాయకులు సురేష్, అస్పార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 'డబుల్' ఇండ్లలో గందరగోళం ?



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లలో భారీ ఎత్తున అవకతవకలు జరిగినట్లు ఎప్పటి నుండో ఆరోపణలున్నాయి. దీంతో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ వ్యవహారంలో రోజుకో వివాదం వెలుగు చూస్తోంది. మొదటి విడతలో ఇండ్లను బహిరంగంగానే అమ్ముకున్నారని ఆరోపణలు రావడం, రెండో విడత 'డ్రా' అసలే తీయకపోవడం ఈ ఆరోపణలకు మరింత ఊతమిస్తున్నాయి. ఇండ్లు, ప్లాట్లు, పొలాలు, కార్లు ఉన్నప్పటికీ ఇండ్ల ను కేటాయించారని, మరి కొందరు ఇండ్ల ను అమ్ముకున్నారని, మరి కొందరు అద్దె లకు ఇచ్చుకున్నారనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. దీనికి తోడు అక్కడ అక్రమంగా డబ్బాలు వేస్తూ, ప్రభుత్వ స్థలాల కబ్జా లకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉండగా, తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా పట్టా అందుకున్న వ్యక్తులకు సైతం ఇంటి భరోసా లేకపోయిందని బాధితురాలు ఆరోపించారు. వివరాలు ఇలా ఉన్నాయి...తూప్రాన్ పట్టణానికి చెందిన గౌసియా బేగం భర్త కీ.శే.ముస్తఫాకు 47వ బ్లాకులో జి1 ఫ్లాటును కేటాయించారు. తర్వాత ముస్లిం వర్గాలకు అందరికీ కలిపి ఒకే చోట పట్టాలిస్తామని, ఇచ్చిన పట్టాల్ని కొందరు దళారులు లబ్ధిదారుల నుండి వెనక్కి తీసుకున్నారు. ఈ క్రమంలో తూప్రాన్ పట్టణానికి చెందిన శివ అనే వ్యక్తి ఏకంగా తన కుటుంబ సభ్యులకు ఏడెనిమిది ఇండ్లు ఇప్పించుకోవడమే కాకుండా, హైదరాబాద్ లో నివాసముండే తన సమీప బంధువు మహల్దార్ గాయత్రి పేరిట పాత తేదీలతో నకిలీ పట్టా చూపిస్తూ ఇంటిని ఖాళీ చేసి తమకు అప్పగించి, వెళ్ళిపోవాలంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారని శనివారం బాధితులు తమ ఆవేదన వెళ్ళగక్కారు. ఉన్నతాధికారులు స్పందించి డబుల్ బెడ్రూం ఇండ్ల అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితులు మీడియా ముఖంగా వేడుకున్నారు.

# నల్ల బారిన తెల్ల బంగారం

**- కనీసం పెట్టుబడి రాని వైనం - దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు - తమకు ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ గ్రామాల రైతుల వేడుకోలు**

పుల్కల్ మేజర్ న్యూస్...ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట చేతికి వచ్చే సమయంలో వరుణుడు ఒక్కసారిగా తమ ప్రతాపం చూపడంతో తెల్ల బంగారం నల్ల బంగారం గా తయారైంది పంట సాగు కోసం వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి పంట నువ్వు చావు చేసినప్పటికీ పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు కురవడంతో అత్తి పంట నల్ల పారిపోయింది అంతేకాకుండా తమ పంటలపై ఎన్నో ఆశలు పెట్టుకొని పరిటాల నువ్వు సావు చేశామని ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు ఆరువాలం కష్టపడి పండించిన పంట తమ కళ్ళముందే





చెడిపోవడంతో పంట సాగు కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలి కనీసం తడిసిన పత్తికి ప్రభుత్వం ఒక క్వింటాలుకు రూ 12, 000 చెల్లిస్తేనే తమ పంట సాగు కోసం తెచ్చిన అప్పులు కొంత మేరకు తీరుతాయన్న ఆశ ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం పత్తి ధర ఇప్పటికీ నిర్ణయించకపోవడం తో ఆయా గ్రామాల రైతులు ఉక్కిరిబిక్కిరిబడుతున్నారు కేవలం పుల్కల్ మండలంలో పత్తి పంటను సుమారు 80 వేల ఎకరాలలో పత్తి పడను సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి చైతన్య తెలిపారు కావున పత్తి నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన పత్తి పంట రైతులను సర్వేలు నిర్వహించి రైతులకు తగిన న్యాయం జరిగే విధంగా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆయా గ్రామాల రైతులు వేడుకుంటున్నారు దేనియెడల రైతులకు గురువుల అన్నమే పాయసం లాగా చేసుకుని ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలు లేకపోతే ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే నష్టపోయినా రైతులను తక్షణమే ఆకకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### మండల అధ్యక్షులు నూనె కుమార్



కొండపాక మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన హామీలను రైతు భరోసా అందించి రైతులు ఆదుకోవాలని బి ఆర్ ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ అన్నారు ఆదివారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల పరిధిలోని వె లి కట్ట చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి సీఎం చిత్రపటాన్ని దగ్ధం చేశారు రాజీవ్ రహదారిపై ధర్నా చేయడంతో ఇరువైపులా భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి ఈ విషయం తెలుసుకున్న కుకునూరు పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని ధర్నా నిర్వహింప చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక అబద్ధాలు చెప్పి రైతులను మోసం చేసి గద్దెనెక్కిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి నుండి విరమించుకోవాలని ఆయన అన్నారు ముఖ్యమంత్రి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు కెసిఆర్ ప్రభుత్వం రైతులకు పంటలు వేయకముందుకే రైతు భరోసా ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని ఆయన పేర్కొన్నారు కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న పది సంవత్సరాలు రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు కర్షకులు కార్మికులు అందరూ సుఖ సంతోషాలతో పండుగలు చేసుకున్నారని అన్నారు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్నం పెట్టే రైతులను కూడా ఆదుకోలేని ప్రభుత్వము వెంటనే రాజీనామా చేయాలని వారి డిమాండ్ చేశారు మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతుల ఉసురు తగిలి పోతారని వారు మండిపడ్డారు రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా ముందుకు కొనసాగిన ఘనత నేటి వరకు ఎక్కడ లేదని ఆ దుస్థితి నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టిందని రైతుల గోస తగిలి వారి ప్రభుత్వము కూలడం ఖాయమని అన్నారు రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా పాటించాలని లేదంటే బి ఆర్ ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా వారికి అండగా ఉంటూ న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని నూనె కుమార్ తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే రైతుల కు రెండు లక్షల రూపాయలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మాఫీ చేస్తారని నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మారుస్తూ ఇప్పటివరకు 40 శాతం కూడా రైతులకు రుణమాఫీ చేయలేదని ఇలాంటి మోసపూరిత వాగ్దానాలు చేసి ఎన్ని రోజులు రాష్ట్రాన్ని పరిపాలిస్తారు రైతులే మీకు సరైన బుద్ధి చెప్తారని వారు ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు అంబటి బాలచంద్రన్ గౌడ్ జిర్ర రాజు రాజిరెడ్డి గొట్టే ఐలయ్య కొలుపుల గంగాధర్ దోమల ఎల్లం పిల్లి నాగరాజు పెరుగు ఆంజనేయులు వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎగవేసి రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### జిన్నారంలో ధర్నా నిర్వహించిన నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు



జిన్నారం మేజర్ న్యూస్...రైతు భరోసా ఇవ్వకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్న రేవంత్ సర్కార్ వైఖరికి నిరసనగా ఈరోజు ఆదివారం నాడు పటాన్ చెరువు నియోజకవర్గం పరిధి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని జిన్నారం మండలకేంద్రంలో గల డా. బి. ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఇతర బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి రైతుల ఉసురు పోసుకుంటున్నారన్నారు. అటు అందరికీ రుణ మాఫీ కాక, ఇటు రైతు భరోసా రాక తెలంగాణ రైతాంగం హరిగోస పడుతున్నారని మండిపడ్డారు. బి. ఆర్. ఎస్ ప్రభుత్వ హయంలో ఖచ్చితంగా సమయానికి రైతు భరోసా డబ్బులు పడేవని, దాని వల్ల రైతులు పంట పండించడానికి ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదని అన్నారు. రేవంత్ సర్కార్ తీరు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన ఉందన్నారు. ప్రజలందరికీ ముద్ద పెట్టే రైతులు ఉసురు



మంచిది కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని రైతులను పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసా అందేవరకు బి. ఆర్. ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి ,బాల్ రెడ్డి ,వెంకటేష్ గౌడ్ ,సోమి రెడ్డి ,శ్రీకాంత్ గౌడ్ ,అంజయ్య యాదవ్ ,బి. ఆర్. ఎస్ ఎం. పి. టీ. సి లు,మాజీ సర్పంచులు,బి. ఆర్. ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన

### స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు శనివారం రాత్రి సీనియర్ జర్నలిస్ట్ జనంసాక్షి సిద్దిపేట బ్యూరో మన్నె. వెంకటేష్ సోదరుడి వివాహం ఇటీవల జరగగా నూతన వధూవరులను వారి ఇంటికి వెళ్లి నరేష్ కుమార్ -రుచిత లను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్మెన్ మంజుల రాజానర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల. సాయిరాం, మాజీ ఎంపీపీ బాలకృష్ణ, బి ఆరెస్ పట్టణ అధ్యక్షుడు కొండం. సంపత్ రెడ్డి, బి ఆరెస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు రెడ్డి. ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్స్ శ్రీనివాస్ యాదవ్, సుందర్, అరవింద్ రెడ్డి, యువజన నాయకులు జువ్వన్న. కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత హామీలతో రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్

**-సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్**

**-మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుచ్చయ్య**



రేగోడు సూర్య- మేజర్ న్యూస్:మోసపూరిత హామీలు ఇచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ నట్టేట ముంచిందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుచ్చయ్య అన్నారు. ఆదివారం రేగోడు లో పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ ,పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ కార్యాలయం నుండి దోపిడి రాజ్యం దొంగల రాజ్యం, సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా వచ్చి బస్టాండ్ లోని గాంధీ చౌక్ వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతుకు రుణమాఫీ, రైతులకు, రైతు కూలీలకు, కౌలు రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన రైతు భరోసా ఎక్కడ ఇస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు ప్రభుత్వం వర్షాకాలం పంటల రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు రవీందర్ మాజీ సర్పంచ్ బాదన పల్లి నర్సింలు, మాజీ ఎంపిటీసీ నర్సింలు, నర్సింగ్ రావు, రాజ్ కమల్, హనుమంతు, మాజీ ఏఎంసి డైరెక్టర్ భూమ్ రెడ్డి, వీరారెడ్డి, సుభాష్, శంకర్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని వల్లంపట్ల దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో ఐకెపి,పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్నామని బిఆర్ఎస్ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రానివ్వకుండా 24 గంటల కరెంటు పెట్టుబడి సాయం అందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. 2014లో 14వ స్థానంలో ఉంటే బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ధాన్యం ఉత్పత్తుల్లో దేశంలో మొదటి స్థానంలో నిలవడం కేవలం రైతుల కృషి మాత్రమేనన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. దళారులను ఆశ్రయించి ఎవరు మోసపోకూడదని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు నిర్వాహకులకు సూచించారు. అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి తొందరగా డబ్బులు అకౌంట్ లో విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్ శ్వేత, వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇద్రి రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, బి ఆర్ ఎస్ పార్టీ మద్దూర్ దూల్మిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి,కాంగ్రెస్ పార్టీ మద్దూర్ దూల్మిట్ట మండల అధ్యక్షులు మేక మల్లేశం, కోల సాయిలు, దూల్మిట్ట సర్పంచుల పోరం మాజీ మండల అధ్యక్షులు చొప్పరి వరలక్ష్మి సాగర్, ఏపిఎం బాబురావు, సిసి ప్రేమలత, పిఏసిఎస్ సీఈవో శ్రీధర్, సిబ్బంది ఉపేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

**● దేవాలయాల నిర్మాణాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ ● గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం తున్కి ఖల్సా గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట. ● సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ నర్సారెడ్డి గారితో కలిసి పాల్గొన్న నీలం మధు.**

గజ్వేల్ మేజర్ న్యూస్..అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం తున్కి ఖల్సా గ్రామంలో మత్స్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన స్థానిక ఇంచార్జ్ నర్సారెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ శ్రేణులతో పాటు నీలం అభిమానులు మధుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సర్వాంతర్యామి అయిన అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని అన్నారు. నూతన దేవాలయాల నిర్మాణాలతో గ్రామాల్లో





ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందన్నారు. గ్రామాల్లో అమ్మవారికి నిర్వహించే బోనాలు, జాతరల వంటి ఉత్సవాలతో ప్రజలందరి మధ్య ఐక్యమత్యం అలవడుతుందన్నారు. అమ్మవారి దయతో తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని అభిలాషించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు నీలం మధు కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మోహన్, విద్యా కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సందీప్ రెడ్డి,కొండల్ రెడ్డి, సాయిగౌడ్, నర్సింహులు,రాజశేఖర్ రెడ్డి,శేఖర్,రవి,శ్రీను, ఉత్సవ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

**- రైతుబంధు లేదంటూ చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.**

**- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి.**

మర్కుక్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన మర్కుక్ లో రైతులందరికీ రైతు భరోసా ఇవ్వలేమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాటలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెర వేర్చాలని కాంగ్రెస్ ప్ర భుత్వం రైతులను మోసం చేస్తున్న ట్లు ఆరోపించారు .రైతులకు రుణ మాఫీ పూర్తి స్థాయిలో చేయ లేదని మండిపడ్డారు . యాసంగి పెట్టుబడి సాగుకు రైతుబంధు సహాయము అందించాలని డిమాండ్ చేశారు. రైతుబంధు కోసం రైతులు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ చేసినట్లు తెలిపారు. కాం గ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని కాలయాపనచేస్తున్నట్లు మండిపడ్డారు. రెతులు ప్రజలు అన్ని విషయాలు



గమనిస్తున్నట్లు తెలిపారు. ఎకరాకు 5000 నుంచి 7500 పెట్టుబడి సహాయం అందిస్తామని చెప్పి రైతులను మోసం చేసున్నట్లు మండిపడ్డారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని మండిపడ్డారు. రైతులను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడ సాధించదని తెలిపారు.రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాజా మాజీ ఏంపిపి పాండు గౌడ్ , వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం మాజీ సర్పంచలు అచ్చం గారి భాస్కర్, దుద్దెడ రాములు గౌడ్, రాజిరెడ్డి, గడ్డం ప్రసాద్, గాయత్రి బాల్ నర్సయ్య ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, స్వామి, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్, కృష్ణ యాదవ్, గ్రామ అధ్యక్షులు అజయ్ రెడ్డి,గ్యార మల్లేశం ఏ ఏం సి డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి, పత్తి బాబు పి ఏ సి ఎస్ డైరెక్టర్ కమ్మరి బాలరాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నరేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, బాపురెడ్డి, సాయిని మహేష్, కృష్ణ గౌడ్ , పత్తి రమేష్, సంతోష్, సాయి, పత్తి ఆంజనేయులు, బింగి లక్ష్మణ్, రాళ్ల బండి బాలకృష్ణ, పరశురాములు, దండు భరత్, శీను, గణేష్, కరుణాకర్, నర్సింలు, మల్లేష్ ముదిరాజ్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిండు కలశాల ఊరేగింపు మహోత్సవం



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం పునఃప్రారంభం మహోత్సవంలో భాగంగా ఆదివారం నాడు మూలవిరట్ ఆంజనేయస్వామికి మాన్యుసూక్తముచే అభిషేకం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్దలతో భజన చేసుకుంటూ ప్రతి ఇంటినుండి మహిళలు నిండుకలశాలను తీసుకువచ్చి డప్పుచప్పుళ్ల మధ్య పురవిధులగుండా ఊరేగింపు నిర్వహించి దేవిదేవతలకు అభిషేకం చేయడం జరిగింది, అలాగే అర్చకులు స్వస్తి వాచనము, మంటప దేవత హెూమం,
మహా గణపతిహెూమం,పురుషాసుక్త,శ్రీసూక్త,రుద్ర,
మాన్యు హెూమం,దేవత విగ్రహాలకు స్థాపాణము,
శ్యయది వాసము,పుష్ప పలది వాసము,
మహాహారతి ఇచ్చి తీర్థప్రసాదాలను వితరణ చేశారు

# కాంగ్రెస్ రైతు భరోసా రైతులకు

## తక్షణమే అందజేయాలి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లో నిరసనలు ఈ సందర్భంగా రైతు భరోసా ఇచ్చేదాకా కాంగ్రెస్ కు వదిలిపెట్టే ప్రసక్తే లేదని మండల టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండిపడ్డారు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ గారి మరియు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పిలుపు మేరకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి రోడ్డుపై భారీ ఎత్తున నిరసనలు చేపట్టారు ఖరీఫ్ పంట రైతులకు పెట్టుబడి కింద అందాల్సిన రైతు భరోసా ఇప్పటివరకు అందజేయలేదని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల నుండి తరిగొప్పుల హుస్నాబాద్ పట్టణాలకు డబుల్ రోడ్డు వేయాలి

మద్దూర్/మేజర్ న్యూస్: చేర్యాల నుండి తరిగొప్పుల వరకు ముస్త్యాల నుండి హుస్నాబాద్ వరకు డబల్ రోడ్డు వేయాలని సిపిఎం పార్టీ మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మద్దూరు మండలంలోని గాగిలాపూర్ నర్సాయపల్లి గ్రామాలలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభలను నిర్వహించారు. ఈ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల కాలంగా చేర్యాల నుండి వల్లంపట్ల మీదుగా తరిగాపుల వరకు అలాగే హుస్నాబాద్ నుండి వల్లంపట్ల మద్దూరు మీదుగా చేర్యాలకు నిత్యం వందల మంది వాహనదారులు రాకపోకలు జరుగుతాయని అన్నారు. బీటీ రోడ్లు వెడల్పుగా లేకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలామంది రోడ్డు వెడల్పు లేక గుంతల మయంగా మారి చాలామంది ప్రాణాలు కోల్పోయారు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించిన అధికారులు పాలకులు పట్టించుకోలేదని ఆపోయారు. ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సింగిల్ బీటీ రోడ్డును డబుల్ బీటీ రోడ్డుగా నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల




సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నారదాసు కనకయ్య బేజారి మల్లారెడ్డి సుంకోజ్ ప్రశాంత్ నాయకులు ఇష్టమైన కిష్టయ్య కనకయ్య బాల సిద్ధులు నర్సిరెడ్డి పరశురాములు అంజయ్య శ్రీను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఎగవేతపై బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిరసన

### రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం పై భవిష్యత్ లో ధర్నాలు,నిరసనలు చేస్తూ ఉద్యమం చేస్తామన్న బీ ఆర్ ఎస్ నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలో రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేదాకా ఈ ప్రభుత్వాని వదలమణి బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. రైతు భరోసా ఇవ్వని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పైన రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా నిరసనలు పెద్ద ఎత్తున చేస్తామని భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలతో ఉద్యమం ఉధృతం చేస్తు ముందుకు వెళ్తామణి బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు ఆదర్శ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి ,కొలన్ బాల్ రెడ్డి ,వెంకటేష్ గౌడ్ , మెట్టు కుమార్ , సోమిరెడ్డి , శ్రీకాంత్ గౌడ్ , అంజయ్య యాదవ్ , నాయకోటి రాజేష్, ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామాకమిటి అధ్యక్షులు,అను బంధ సంఘాల అధ్యక్షులు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు ఇవ్వాలని ధర్నా రాస్తారో

### మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా కాంగ్రెస్ డాం డాం అంటూ నినాదాలు చేస్తూ బస్టాండ్ వరకు ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా ఒంటరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను యువనందుకు నిరసనగా తూప్రాన్ లో ధర్నా నిర్వహిస్తున్నామని, వెంటనే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, తూప్రాన్ పట్టణ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ చారి, మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, జిన్న రాజు, మాజీ సర్పంచులు బి ఆర్ ఎస్ నాయకులు ధర్నాలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిషేధిత మూడు ముక్కలాట

### 6 మందిని అదుపులోకి తీసుకొని స్పెషల్ టాస్కోర్స్ పోలీసుల దాడులు.. రూపాయలు 91,270/- సీజ్



పటాన్ చెరు మేజర్ న్యూస్..జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు.. జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అసాంఘిక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుంది. ఈ దాడులలో భాగంగా ఆదివారం నాడు పటాన్ చెర్ మండలం ఇంద్రేశం గ్రామంలో కొంత మంది వ్యక్తులు ప్రభుత్వంచే నిషేదించిన మూడు ముక్కలాట (పేకాట) ఆడుతున్నారని సమాచారం అందిన వెంటనే టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు అక్కడికి చేరుకొని, పేకాట ఆడుతున్న 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూపాయలు 91,270 మరియు పేకాటకు వినియోగించిన కార్డ్స్ సీజ్ చేసి, తదుపరి విచారణకై పటాన్ చెర్వు పోలీసు స్టేషన్ కు తరలించారు..కుంస నర్సింగరావు తండ్రి జియ్యన్న, వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి: మేస్త్రీ, నివాసం: కిష్టారెడ్డిపేట, పటాన్చెరు. కుంచాల.వెంకటేశ్వర్ తండ్రి అంకమ్మ, వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ నివాసం ఇంద్రేశం, . కుంచాల పోతురాజు తండ్రి అంకయ్య, వయ–స్సు 43 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ, నివాసం ఇంద్రేశం, పటాన్చెరు . తేనీరు అంకంరాజు తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ, నివాసం ఇంద్రేశం, పటాన్చెరు . ఖాసిం తండ్రి మస్తా, వయస్సు: 31 సంవత్సరాలు , వృత్తి : వ్యాపారం, నివాసం పటాన్చెరు . తేనీరు హరిబాబు తండ్రి నాగయ్య, వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ, నివాసం వనస్థలిపురం, హైదరాబాద్.

# అట్లతద్ది....



ప్రతీ సంవత్సరం ఆశ్వీయుజ బహుళ తదియనాడు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ "చంద్రోదయ ఉమావ్రతం – అట్లతద్ది" స్త్రీలకు చక్కని ఆనందాన్ని జీవితంలో చక్కని విచిత్రానుభూతులను కలిగిస్తూ ఉంటుంది. ఈ పండుగలో ఒక విశేషం ఉన్నది. కొన్ని వ్రతాలైతే వివాహితులైన స్త్రీలు మాత్రమే నిర్వహిస్తారు. కానీ, ఈ పండుగ పిన్నలు, పెద్దలు కూడా కలిసి వయోభేదం లేకుండా ఆచరిస్తారు. పిల్లలతోబాటు తల్లులు కూడా 20 సం. వెనకకి పోయి బాల్యజీవితంలోకి వెళ్ళి ఆనందం పొందుతారు. ఇక ముడుకాళ్ల ముదుసలి అయిన బామ్మగారు కూడా! వారి ఆటలాడుకుంటున్న వారినందరని తన దగ్గరకు రప్పించుకుని అమ్మాయిలూ... చూచారా... నా చిన్నప్పుడూ! అంటూ, వారి చిన్ననాటి జ్ఞాపకాలు, అనుభవాలు ..చూచారా... నా చిన్నప్పుడూ! అంటూ ఉంటారు. అటువంటి వృద్ధులలో నవయవ్వనం తొణికిసలాడేది ఈ పండుగలోనే. ఇట్టి ఆటపాటలు కనువిందుచెయ్యాలి అంటే పల్లెసీమలే పట్టుకొమ్మలు. ఈపండుగను పల్లెలలో అయితే ఊయల పండుగ అంటూ, మరికొందరు గోరింటాకు పండుగ అంటూ, ఇలా ఈ "చంద్రోదయ ఉమావ్రతం – అట్లతద్ది" పండుగను వివిధ నామాలతో పిలుచుకుంటూ ఉంటారు. స్త్రీలకు ఇటు చక్కని ఆనందాన్ని అటు సకల సౌభాగ్యాలను ఒసగే ఈ పండూగలోని ఆ "ఉమాదేవిని" ఒక్కసారి ఇలా ప్రార్థించి మరలా ముచ్చటించుకుందాం. ఇక ఈ పండుగ ముందు రోజు భోగి అంటారు. ఈ రోజు స్త్రీలు, పిన్నలు, పెద్దలు చేతులకు పాదాలకు గోరింటాకు పెట్టుకొని, ఎవరిచేయి బాగా పండితే వారు అంత అదృష్టవంతులై వారి అభీష్టాలు అన్ని నెరవేరుతాయని విశ్వసిస్తూ ఉంటారు. తరువాత ఒకరిచేతులు ఒకరికి చూపించుకుంటూ నాచేయి బాగా పండింది అంటే! నా చేయి బాగా పండింది అంటూ సంబరపడిపోతూ ఉంటారు. ఈ పండుగ కోసం ప్రతి ఇంటా వారి పెరిటిలో ఊయల కట్టుకుంటారు. మరుసటి రోజు ఆశ్వీయుజ బహుళ తదియనాడు (అట్లతద్ది) తెల్లవారు ఝామునే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుని, "చద్దీన్నం గోంగూరపచ్చడి పెరుగు అన్నం" తో కడుపార భుజించి, ఇరుగు పొగురువారినందరిని లేపుతూ.... అట్లతద్దోయ్ ఆరట్లోయ్ ముద్దపప్పోయ్ మూడట్లోయ్...అంటూ! పాటలు పాడుతూ ఇరుగు పొరుగువారిని లేపి వారికి తోడ్కొనివచ్చి వివిధరీతుల ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ, ఊయల ఊగుటలో ఒకరిపై ఒకరు పోటీపడుచూ పల్లెవాసులందరికీ మరింతగా కనువిందు చేస్తారు. ఇక ఆరోజు "చంద్రోదయము" అయ్యేవరకు భక్తి శ్రద్ధలతో ఉపవాసముండి, చంద్రోదయముకాగానే స్నానమాచరించి మడిగా అట్లు వేసుకొని నివేదనకు సిద్ధం చేసుకుంటారు. అనంతరం షోడశోపచారములతో 'ఉమాశంకరులను పూజించి అట్లతద్ది వ్రత కథను చెప్పుకుని, ఆ కథాక్షతలను శిరస్సులపై ఉంచుకొని ముత్తైదువులతో కలిసి భుజిస్తారు. ఇలా ఆచరిస్తే, కన్నెపిల్లలకు నవయవ్వనవంతుడైన అందమైన భర్త లభిస్తాడని, వివాహితులకైతే ఆ ఉమాదేవి అనుగ్రహముతో మంచి సౌభాగ్యము కలిగి సర్వసౌఖ్యములను అనుభవిస్తూ పిల్లపాపలతో సుఖమైన ఆనందమైన జీవితం అనుభవిస్తారని ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ వ్రతం పై కూడా, ఒక గాథ ఉన్నది. పూర్వం ఒక మహారాజుకు రూప లావణ్యవతి అయిన కూతురు ఉండేది ఆమె పేరు "కావేరి". ఆమె తల్లి వలన ఈ వ్రతమహత్యమును తెలుసుకుని తన రాజ్యమందుగల ఆమె స్నేహితురాళ్ళు మంత్రి కూతురు, సేనాపతి కూతు–రు, పురోహితుని కూతురుతో కలిసి " ఈ చంద్రోదయ ఉమావ్రతాన్ని" అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించింది. కాని తోటి మంత్రికూతురికి, సేనాపతి కూతురికి, పురోహితుని కూతురుకి వివాహ వయస్సు రాగానే నవ–యవ్వనవంతులైన అందమైన భర్తలతో వివాహము జరిగింది. అంత మహారాజు! అమ్మాయి స్నేహితురాండ్రకు వివాహములు జరిగిపోవుచున్నవి అని తలచి తన కుమార్తెకు వివాహ ప్రయత్నములు చేయనారంభించగా కురూపులు, వృద్ధులైన పెండ్లికుమారులే తారసపడసాగిరి. మహారాజు ప్రయత్నములన్నీ విఫలములగుట చూచిన రాకుమార్తె చివరకు తన తండ్రి వివాహము చేయునేమో అని భయముచెంది, ఆ రాజ్యమునకు సమీప అరణ్యమునకు పోయి ఘోరమైన తపస్సు చేయసాగింది. ఒకరోజు పార్వతీ పరమేశ్వరులులోక సంచారముచేస్తూ ఘోరమైన తపమాచరిస్తున్న ఆ ముక్కు పచ్చలారని రాకుమార్తెపై అనుగ్రహము కలిగి ప్రత్యక్షమై ఓ కన్యాకుమారీ! ఎందులకై ఈ ఘోరమైన తపమాచరించుచున్నావు? నీకు ఏ వరం కావాలో కోరుకోమనగా 'ఓ ఆది దంపతులారా! నేను నా స్నేహితురాండ్రముకలిసి నా తల్లి ద్వారా తెలుసుకున్న "చంద్రోదయ ఉమావ్రతం అట్లతద్ది వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించగా వార్కి మంచి భర్తలు లభించుట ఏమిటి? నా తండ్రిగారు చేయు ప్రయత్నములు ఫలించక కురూపులు, వృద్ధులు అయినవారు లభించుట ఏమిటి? ఇందులో నాదోషమేమిటి?' అని దుఃఖించసాగెను.

# ముఖ్యమంత్రి మొండి వైఖరితో గ్రూప్ వన్ రిజర్వేషన్లకు విఘాతం..

▶▶ గ్రూప్ 1 పరీక్షలను వెంటనే వాయిదా వేయాలి ▶▶ జీవో నెంబర్ 29 రద్దు చేయాలి ▶▶ రిజర్వేషన్లకు అన్యాయం చేస్తే సహించం ▶▶ ముఖ్యమంత్రి మొండి వైఖరి వీడాలి ▶▶ జాతీయ బీసీ, ఎస్సీ ,ఎస్టీ కమిషన్ లకు ఫిర్యాదు చేస్తాం ▶▶ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గ్రూప్ 1 పరీక్షలలో బీసీ ,ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న జీవో నెంబర్ 29 ని ఎత్తివేయాలని, రిజర్వేషన్ల అమలులో అక్రమాలు జరిగితే సహించమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మొండి వైఖరిని వీడి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్ ప్రెస్ క్లబ్ లో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్ అధ్యక్షతన 15 విద్యార్థి, యువజన సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షలలో ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు అన్యాయం జరిగిందని మూడు నెలల క్రితమే ముఖ్యమంత్రి, ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కానీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా బలహీన వర్గాల యువకులకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు రావద్దని కుట్రతోనే స్పందించలేదని తెలిపారు. సుప్రీంకోర్టు రిటన్ షా అనే కేసులో 2004 లోనే మొదట ఓపెన్ కేటగిరి ఫలితాలు ప్రకటించి కటాఫ్ ముగిసిన తర్వాతనే రిజర్వేషన్లను ప్రారంభించాలని తీర్పు చెప్పింది. కానీ ప్రభుత్వం గ్రూపు వన్ లో ఈ విధానం పాటించడం లేదని ఆవేదన చెందారు. మెరిట్ లో వచ్చిన వారిని ఓపెన్ కేటగిరీలో వచ్చిన వారిని కూడా రిజర్వేషన్ కింద లెక్కించి అన్యాయం చేశారన్నారు. ఈ విధానంతో దాదాపు పదివేల మంది ఎస్సీ, ఎస్టీ ,బీసీ వర్గాలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు.. యూపీపీఎస్సీ ప్రిలిమ్స్ లో కూడా ఈడబ్ల్యూఎస్ ,ఓసి, ఓబీసీ ,ఎస్సీ ,ఎస్టీ వంటి అన్ని రిజర్వేషన్లను పాటించిన తర్వాతనే రిజల్ట్ ఇస్తున్నారు కానీ టిజిపిఎస్సి ప్రిలిమ్స్ లో ఈ విధానాన్ని పాటించక పోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. ఇది రిజర్వేషన్స్ స్ఫూర్తి కి విగాథం కలుగుతుందని ధ్వజమెత్తారు. జీవో నెంబర్ 29 తప్పని దేశమంతా గగ్గోలు పెడుతుంటే ముఖ్యమంత్రి మరియు ప్రభుత్వ అధికారులు మొండిగా పరీక్షలు నిర్వహించేందుకు ముందుకు పోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ విధానాన్ని అడ్డుకుంటున్న నిరుద్యోగులపై లాఠీ చార్జీలు జరిపి పరీక్షలు జరిపేందుకు ప్రభుత్వం ముందుకు పోవడం బాధాకరమన్నారు. దీనిపై జాతీయ బిసి, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. పరీక్షలను వాయిదా వేయకుంటే తమ ఆగ్రహానికి గురికాక తప్పదని ముఖ్యమంత్రిని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు వేముల రామకృష్ణ ,సి రాజేందర్ ,జి అనంతయ్య ,నందగోపాల్, ఉదయనేత, మోడీ రాందేవ్, ఋషి కుమార్, ఉమామహేశ్వర్, సహదేవ్, రామకోటి, మహేష్, శివ ,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్




చౌదరిగూడ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 20) : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా ఇవ్వక పోవడంతో బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. ధర్నా చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తలించారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ పడకంటి వెంకటేష్, జిల్లెడ్ మాజీ సర్పంచ్ మీదిగడ్డ బాబురావు, మాజీ కోబిఆప్షన్ మెంబర్ కోనేరు నర్సింగ్ రావు, నాయకులు కొండి యాదయ్య, రామచంద్రయ్య, ఇంద్ర నగర్ అక్రం, హోటల్ అజ్మీర్, పులిమద్ది గోపాల్, దీమ గణేష్, ఎదిర నర్సింలు, ఇంద్ర నగర్ జబ్బార్, పద్మారం మాజీ ఎంపీటీసీ రాములు, వీరన్న, యాదయ్య తదితరులు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జగదీశ్వర్ గౌడ్

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కూకట్ పల్లి మేజర్ న్యూస్, నిరుపేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ జయ శంకర్ కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఆదివారం జయ శంకర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో శ్రద్ధ గ్లోబల్ హాస్పిటల్ ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా వి. జగదీశ్వర్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శశిధర్ ను అభినందించారు. ఉచిత వైద్య శిబిరాలో ఈసీజి, బిపి, షుగర్, జనరల్ హెల్త్ గైనకలజిస్ట్, ఫిజీషియన్ సేవలు అందించారు. సుమారు 350 మంది వినియోగించుకున్నారు. ఈ



కార్యక్రమంలో డాక్టర్లు డి.వై. నాయుడు, ఏఎఫ్ ఐ హెచ్.సౌమ్య, ఉమా, వెంకట కుమారి, విజయ్ భార్గవ్, స్టాఫ్ స్వప్న, సుధారాణి, సువర్ణ, అనిల్ , ఎస్సై ఎం.విగ్నేష్, జయ శంకర్ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయాల జోలికి వస్తే ఖబడ్దార్

## - కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





హయత్ నగర్, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ అమ్మవారిని కాళ్లతో తన్ని అవమానించిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన హిందువుల పైన పోలీసులు అత్యుత్సాహంతో చేసినా లాఠీఛార్జిని తీవ్రంగా ఖండిస్తూ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులుగా హిందువులపై, హిందూ దేవీ దేవతలపై విద్వేషాలు రెచ్చగొడుతూ నగరంలో మీటింగ్లు పెట్టుకుంటే ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుందని? గతంలో హైదరాబాద్ లో జరిగిన ఉగ్రదాడులను మర్చిపోయారా.? లా అండ్ ఆర్డర్ కాపాడే బాధ్యత ప్రభుత్వానిదని, ప్రభుత్వం కళ్ళు కప్పి, పక్కన ఉన్న మసీదులో 30 మందికి పైగా విద్వేషపూరితమైన శిక్షణ ఎలా, ఇచ్చారన్న విషయంపై విచారణ జరపకుండా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న హిందువుల పైన లాఠీఛార్జ్ చేయడం అమానుషమన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వచ్చిన ముఠా వివరాలు బయటపెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఇకపై దేవాలయాలపై ఎలాంటి దాడులకు పాల్పడిన ఊరుకునేది లేదని కార్పొరేటర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు సంఘీ అశోక్, గోవింద చారి, ఇతర బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను దేశంలోనే అతి పెద్ద టెర్మినల్ గా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని కేంద్ర బొగ్గు,గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అదివారం మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్,మాజీ ఎమ్మెల్యే ఎన్ విఎస్ ఎస్ ప్రభాకర్,దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తో కలిసి ఆయన రైల్వే టెర్మినల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అత్యాధునికంగా అధునాతనంగా అన్ని వసతులతో నిర్మిస్తున్నామన్నారు. అతి త్వరలో దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే అడ్వైజరీ బోర్డ్ సభ్యులు నాథం,లక్ష్మణ్ గౌడ్,కొమ్ము నర్సింగరావు,నాయకులు చల్లా ప్రభాకర్,నాగమణి తదితర నాయకులు పాల్గొన్నారు.

# జెరిపాటి జైపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భాషిపాక యాదగిరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఎంబీసీ చైర్మన్ జెరిపాటి జైపాల్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి ఆయనకు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొరపల్లి పరుశరాములు, నాగుల మల్లేష్, బోల్లం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన సీనియర్ కాంగ్రేస్ నాయకులు విఠల్ నాయక్, కమిటీ డైరెక్టర్ గా నియమితులైన పూర్ణయాదవ్ లను అదివారం ఎఎస్ రావునగర్ డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శెట్టి ప్రసాద్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ రావునగర్ డివిజన్ కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గోన్నారు.

# సూర్య దిన పత్రిక 17 వసంతాలు పూర్తి చేసుకొని 18 వ వసంతంలోకి అగుడుపెడుతున్న శుభ సందర్బంగా సూర్య యాజమాన్యానికి హార్థిక శుభాకాంక్షలు



**ఎ. దేవరాజు**
మిరుదొడ్డి మండల బిజేపి పార్టీ అధ్యక్షులు



**యం. రాజేశం**
మిరుదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**వి. నారాయణ రెడ్డి**
మిరుదొడ్డి మండల బిజేపి పార్టీ ఉపాధ్యక్షులు



**నవీన్ రావు**
బిజేపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు



**ఎ. స్వామి**
ఆత్మ కమిటీ డైరెక్టర్



**యం. ఐలయ్య**
అను మినరల్ వాటర్ ప్లాంట్ మిరుదొడ్డి



**కె. కిష్టయ్య**
బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**మల్లయ్య**
కొండాపూర్
సెల్ : 9949609425



**శ్రీనివాస రావు**
ఇరిగేషన్ శాఖ ఎఈ

